"పంజరంలో పసిపాప" **కథా సంగ్రహం:**

కాంతా, కనకం కళ్ళబడితే బ్రహ్మదేవుడికైనా రిమ్మతెగులే అన్నది, ఆనాటికి, ఈనాటికి పరమ సత్యంగానే పరిగెడుతోంది. కనకం ఉంటే కాంతనే కొనుక్కోవచ్చు, లోకాన్నే ఏలవచ్చు అనే సిద్ధాంతానికి వచ్చేశాడు నేటి దురహంకారి మానవుడు.

కలవారి కుత్తుకలు రోజుకోచోట గుప్‌చిప్‌గా కోస్తున్నారు. ముఖ్యంగా ఆఊళ్ళో ప్రజాహితకార్యాలు సాగిస్తున్న 'టైగర్స్ క్లబ్' సంపన్న సభ్యులు. ఒక్కొక్కరుగా రాలిపోతున్నారు. అందరూ ఏదో విచిత్రమైన మారణాయుధానికే బలైపోతున్నారు. స్థానిక సి. ఐ. డి. లు ఈ ఖూనీల ఆచూకితీయడానికి ఎడతెరిపిలేకుండా కృషిచేస్తున్నారు. చివరకు సి. ఐ. డి. కుత్తుకే తెగేసరికి పోలీసుశాఖకే తలవంపుగా తయారైంది. అదే సమయంలో ధర్మకార్యాలకు పేరుపడ్డ ధర్మారావు దంపతుల్ని వారి ఇంటనే అతిక్రూరంగా చంపబడ్డారన్న వార్తతో ఆ ఊరు గజ గజలాడిపోయింది. ధర్మారావుగారి ముద్దులపాప శాంతి ఈ మారణాయుధానికి దొరకకుండా బ్రతికి బైటపడింది. తమ పెరటి లోనే నమ్మకంగా పడివున్న గంగిరెద్దులపిల్ల మల్లిఒడిలో చేరినపాప - అమ్మను, నాన్నను చంపేశారంటూ బావురుమని ఏడ్చింది. పాప ప్రాణస్నేహితులు రామన్న (ఎద్దు) లక్ష్మణ్ణ (కుక్క) హనుమంతు (కోతి) వేయికళ్ళతో పాపను కాపాడసాగాయి. ఈ ధారుణాలకు ఢిల్లీ నేరపరిశోధన శాఖే దద్దరిల్లిపోయింది. ఈ భయంకర కిరాతకుల ఆచూకి తీయడానికి నేరపరిశోధనలో పేరుమోసిన శ్రీధర్ అనే చాకులాంటి యువకుణ్ణి నియమించారు.

సింగపూర్, హాంకాంగ్, రంగూన్ ఇంకా అనేక పట్టణాలతో అతిచలాకిగా చాకచక్యంతో, చీకటివ్యాపారం సాగిస్తున్న, ఖరోటక ఖూనీ ముఠానాయకుకునికి పాప ఒక పెద్దసమస్యగా తయారైంది. పాపను సజీవంగా తనకు అప్పజెప్పమని, తన తొత్తులకు హుకుంజారీ చేశాడు. అంతేకాదు పాపతోబాటు, పాప పంచప్రాణాలుగా చూసు కొనే వెంకటేశ్వరస్వామి బొమ్మనుకూడా తెచ్చితీరాలని ఆజ్ఞాపిం చాడు. కోటీశ్వరుడి తల కొడితే తలకోలక్ష గిడుతుంది, కాని ఏడేళ్ళ పాపను పట్టుకుంటే ప్రయోజనం ఏముందో ఆ తొత్తులకు అర్ధంకాలేదు. అయినా నాయకుని ఆజ్ఞ పాటించితీరాల్సిందే! క్షణానికో ఖూనీచేసే ఈ ముఠాకు పాపను పట్టుకోటం బ్రహ్మప్రళయం కాసాగింది. పాప చుట్టూ మల్లి, రామన్న, లక్ష్మణ్ణ, హనుమంతు విష్ణుచక్రంలా తిరుగు తున్నారు. వీరికితోడు మరోకొత్తకుర్రాడు మల్లితో చేతులు కలిపి, పాపను వేయికళ్ళతో కాపాడుతున్నాడు. ఎందరి ప్రాణాలోతీసిన ఈ ఖసాయిముఠాకు మల్లెదండి, సింహస్వప్నమైంది. పాపను పట్టు కోడం ఆలస్యమయ్యేకొలది ముఠానాయకుడు నిప్పులుక్రక్కసాగాడు. ఏక్షణాన, ఎవ్వరినికాల్చిపారేస్తాడోనని, తొత్తులు హడలిపోసాగారు!

చివరకు పాప ఆ ఖూనీకోర్ల పంజరంలో ఎలా బంధింపబడింది?

ఈ పాపతో ఆ ముఠాకు ఉపయోగమేమిటి?

వెంకటేశ్వరస్వామి బొమ్మకోసం ఎందుకు తాపత్రయం పడు తున్నారు?

పాప కోసం మల్లి ఏంచేసింది ?

పాప కనబడక పోయేసరికి రామన్న, లక్ష్మణ్ణ, హనుమంతులు ఏమిచేశారు ?

శ్రీధర్ ఆ ఖూనీ ముఠాను పట్టుకోగలిగాడా ?

పాప విలువ ఎంత ?

ఆ పాపను ఎవ్వరు, ఎలా రక్షించగలిగారు ?

తెరపై చూచి ఆనందించండి.

— o —

పాటలు

— ० —

పాట 1

రచన : విజయరత్నం   పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం.
యల్. ఆర్ ఈశ్వరి.

పచ్చని సంసారం
మన చక్కని అనుబంధం
హాయి హాయి ... అనుదినం   ॥పచ్చని సంసారం॥
కన్నులలో పలుకాంతులున్నవి
వెన్నెలతో నిన్ను ఎన్నుకున్నవి
మధురీభావన మదిలోన రేగి
కోరుకున్నది నిన్నే ... నిన్నే ...   ॥ఇలలో॥
కడలి హృదయాన సెలయేరు తీరు
కలసిపోయాను నీలోన నేను
ముద్దులకు సరిహద్దులున్నవి
ముచ్చటిగా అవి హత్తుకున్నవి
తెలుపలేనిక పదే పదే -   ॥అది॥
జీవితమే ఒక రంగుల రాట్నం
జంటలతో ఇది నిండినలోకం
మనసులలో సుఖశాంతులున్నవి
మమతలలో పెనవేసకున్నవి
జన్మజన్మాలు ఈ తీరుగానే
సాగిపోదము - ఇలా - ఇలా - ఇలలో

పాట 2

రచన : కొసరాజు   పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

ఓరోరి బసవన్న। డూడూడూ బసవన్న
చూడరా మాయదారి వేషాలు
తెలుసుకో లోకంలో మోసాలు-డుం-డుం డుం
చెంపశిగలు పెంచుకొని। చెడ్డీలు వేసుకొని
ధమ్మారో। ధమ్, దమ్మారో అంటారు
హరెకృష్ణ హరేరాం, హరేకృష్ణ హరేరాం
మల్లెపూల పందిట్లో। మాటున్నదంటాడు
శుక్రవారం సంతలోన - చూసుకోమంటాడు
చిత్తకార్తె కుక్కల్లే। వెంటతగులు కుంటాడు।
తన్నరా పళ్లురాలిపొయ్యేట్టు
పొడవరా బుద్ధిజాగ వచ్చేటు॥
చుక్కలాంటి చక్కనైన। పెళ్ళామువుంటేను
దారినబోవు పడుచులతో వరసలాడుతుంటాడు
పైకలిస్తానంటాడు। కోకలిస్తానంటాడు
సందు చిక్కితేచాలు। పైనచెయ్యివేస్తాడు
వీడూ పెద్దపేరుగల్లోడు। పాడరా బుర్రరామకీర్తనం॥
దొంగెవడో। దొరయెవరో తెలియకున్నదీ
వీడి-రంగుచూస్తె రకమేమి తేలకున్నదీ
కిల్లాడిగాడువీడు, కనుసైగచేస్తాడు
పక్కన్నే చేరుతాడు। అబ్బో పైటలాగుతాడు
కుమ్మరా కొమ్ములతో పొడిసి। దంచరా
వెనకముందు చూడకండ॥

పాట 3

రచన : గోపి   పాడినవారు : పి. సుశీల, రామకృష్ణ

నాజంటా నువ్వుంటేచాలు బ్రతుకంతా!
అడుగున అడుగేసి తోడూనీడై
వయసే – సిరివెన్నెలా
వలపే – ఒక కౌ
మనసులు వెలగాలి దీపాలులాగా
మనువులు కలవాలి ఆ వెలుగులోనా ॥నాజంటా॥

మల్లి, మరువం సిగపూలు
రేపిన ఆశలు పదివేలు
నీ ప్రతి అణువు నే నిండిపోనా
కొంగు కొంగు ముడివేసి
చెయ్యా చెయ్యా పెనవేసి
నీ ఒడిలోన నే ఒరిగిపోనా!
పలికే – నవమల్లికా
కులుకే – నా కానుకా
విరిసిన అందాలు నే దోచుకోనా?
పొదిగిన నీ నీడ తలదాచుకోనా! ॥నాజంటా॥

పాట 4

రచన : కొసరాజు   పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

ఆనందమ్ అందిస్తాను టూాయు
అందాన్ని చిందిస్తాను టూాయు
బ్యూటీకి రాణినంటె నేనే
ఓ, హెూ, హెూ షోగ్గాడా! రారా
నీదాన్నిరా—ఇటురా, తళుకూ! బెళుకూ, కులుకూ కనరా—
వయసులో వున్నానురా—
వలచితే జోరుందిరా—
మంచిసమయమూ, మించిపోవురా
మాటలేలరా, మనసు నీదిరా   ॥ఆనందం॥

స్వర్గాన్ని చూపిస్తా! రారా
కైపెక్కిస్తా—హే హే—హే హే—హే హే
బుల్ బుల్, జిల్ జిల్! హుషార్
పిలిచితే రావాలిరా!
చిలిపిగా నవ్వాలిరా—
హాయి—హాయిగా తీయితీయగా
మోజులోన నిను ముంచేస్తారా...   ॥ఆనందం॥

పాట 5

రచన : కోట సత్యరంగయ్యశాస్త్రి యమ్. ఎ.   పాడినవారు :
వసంత

శ్రీ వెంకటేశా దేవా
కరుణించి కాపాడరావా
అమ్మవు నీవే నాన్నవు నీవే
నీవే నా దేవుడవని అమ్మచెప్పెను
నీవుతప్ప దిక్కెవ్వరు వేరేలేరు తండ్రి
చల్లని దయచూచి నన్ను ఏలుకొనుముస్వామి అమ్మా...?

పసిపాపను అయ్యయ్యో
పంజరాన పట్టుబడితి
అడుగడుగున ఆపదలలో చిక్కుకుంటిని
గుడిలోనికి నీచెంతకు చేరుకుంటిని
నమ్మితి నీ పాదములను వదలనింకస్వామి
॥శ్రీ వెంకటేశాదేవా॥

: శుభం :